

# పేదల కలలకు గృహాల శుభారంభం

- బెండలపాడు గిరిజన గ్రామంలో చారిత్రక ఘట్టం
- పల్లె వీధుల్లో పండుగ వాతావరణం
- గృహలక్ష్ముల కన్నీళ్లలో ఆనంద ప్రతిబింబం







**చంద్రుగొండ / కొత్తగూడెం సెప్టెంబర్ 3 నవభూమి ప్రతినిధి:** బెండలపాడు గిరిజన గ్రామం బుధవారం చారిత్రక ఘట్టానికి వేదికైంది. పల్లె వీధుల్లో మంగళవాయుల స్వరాలు మార్మోగాయి. గృహలక్ష్ముల కన్నీళ్లలో చిరునవ్వులు మెరిశాయి. పిల్లల చేతుల్లో పూలదండలు ఊగిపోతూ, గడచిన దశాబ్దాలుగా ఎదురుచూసిన కలలు నేడు సాకారం అయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తలుపులు తెరిచి పేదల గృహప్రవేశం చేయించడంతో బెండలపాడు పల్లె అంతా పండుగ వాతావరణంలో తేలిపోయింది. ఒక గుడిసె నుంచి గౌరవ గడప దాకా సాగిన ఈ ప్రయాణం పేదవాడి ఆత్మగౌరవానికి కొత్త రూపం ఇచ్చింది.

**పేదల ఆనందమే నిజమైన గెలుపు: పొంగులేటి**

ఈ గృహప్రవేశాల వేడుకను పర్యవేక్షించిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ%"% ఇది కేవలం గృహప్రవేశం కాదు. ఇది పేదవాడి గెలుపు. కులం, మతం, రాజకీయాలు అనే తేడా లేకుండా ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేరేలా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు. ఇదే ఇందిరమ్మ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం అని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గృహనిర్మాణ శాఖను నిర్వీర్యం చేసి పేదల కలలకు దెబ్బతీసింది. కానీ ప్రస్తుత ప్రభుత్వం వచ్చాక మళ్లీ ఆ శాఖను బలోపేతం చేసి లక్షలాది పేదలకు సొంతింటి కలను నిజం చేస్తున్నాం అని తెలిపారు.


ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన మాటకు ఈ ఇళ్లే సాక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. ఒక పేదవాడికి ఆత్మగౌరవం, భరోసా, భద్రత ఇవ్వడమే మా ధ్యేయం. పది సంవత్సరాలు పాలించిన వారు ఇళ్లు ఇవ్వలేకపోయారు. కానీ మనం ఇచ్చిన మాట నిలబెట్టి ఇళ్లు కట్టిస్తున్నాం. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం 23 లక్షల ఇళ్లు ఇచ్చిన ఘనత సాధించింది. ఇదే మా చరిత్ర. ఇక ముందూ పేదలకు మరింత పెద్ద స్థాయిలో గృహాలు అందజేస్తాం అని స్పష్టం చేశారు.

నల్గొండలో 90 ఏళ్ల వృద్ధురాలికి ఇల్లు ఇస్తానని కేసీఆర్ ఇచ్చిన మాట నిలబడలేదు. అదే ఊరికి మన సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలపై 119 ఇళ్లు ఇచ్చాం. ఆ వృద్ధురాలికీ సొంతింటి గడప దాటే అదృష్టం కలిగింది. తన సొంత ఊరైన చింతమడకకే ఇల్లు ఇవ్వని మాజీ ముఖ్యమంత్రి ఉన్నాడు. కానీ మన ప్రభుత్వం అక్కడ కూడా పేదలకు ఇళ్లు కట్టించింది అని వ్యాఖ్యానించారు.

# ఢిల్లీలో మంత్రి తుమ్మల బిజీ బిజీ

- కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో మంత్రి తుమ్మల భేటీ
- ఎరువుల సబ్సిడీ పెంపుపై విజ్ఞప్తి

2



నవభూమి
జిల్లా అనుబంధం
04 సెప్టెంబర్,2025 గురువారం పేజీలు:3
www.epaper.navabhoomi.in




# ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి



**కొత్తగూడెం సెప్టెంబర్ 3 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో బుధవారం ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గృహనిర్మాణ, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకాటి శ్రీహరి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామ రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, అశ్వారావుపేట, పినపాక, భద్రాచలం, ఇల్లందు, కొత్తగూడెం, వైరా, సత్తుపల్లి ఎమ్మెల్యేలు జారే ఆదినారాయణ, పాయం వేంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, కూనంనేని సాంబశివరావు, రాందాస్ నాయక్,మట్టా రాగామయి తదితరులు ముఖ్యమంత్రితో పాటు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ముందుగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు బచ్చల నరసమ్మ, రమణల గృహాలను ప్రారంభించి వారితో ముఖాముఖి మాట్లాడారు. అల్పాహారం సేవించారు. ఇందిరమ్మ ఇళ్ల ముందు మొక్కలు నాటారు. గతంలో వైఎస్ఆర్ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా గృహాలు మంజూరైన విషయాన్ని గుర్తు చేస్తూ, ఆ తర్వాత పది సంవత్సరాల పాటు ఆగిపోయిన ఈ పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం మళ్లీ పునరుద్ధరించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు కల్పించేందుకు కృషి చేస్తోందని పేర్కొన్నారు. నూతన గృహప్రవేశాల సందర్భంగా గ్రామంలో అడుగుపెట్టగానే





చిరు జల్లులు కురవడం దేవుని ఆశీర్వాదాలుగా భావిస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు. బెండలపాడు గ్రామానికి మొత్తం 312 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ పి.వి. గౌతమ్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐటిడిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాహుల్, ట్రైనింగ్ కలెక్టర్ సౌరభ్ శర్మ తదితర అధికారులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి లబ్ధిదారులతో సమావేశమై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

# హనుమంతుని గుడి లేని గ్రామం ఉండొచ్చేమో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామం ఉండదు

5

# ఐఎన్‌టియుసి నుంచి బీఆర్ఎస్‌లో చేరిక





**మణుగూరు సెప్టెంబర్ 3 నవభూమి ప్రతినిధి:** టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బుధవారం సింగరే ఐ ఎన్ టి యు సి నేతలు ఊకంటి ప్రభాకర్ రావు నేతృత్వంలో 300 మంది బి ఆర్ ఎస్ కండువా కప్పుకున్నారు. బుధవారం ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో భద్రాద్రి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు రేగా కాంతారావు ఆధ్వర్యంలో ఐదు బస్సుల్లో ఎర్రవల్లి చేరుకున్న ఊకంటి ప్రభాకర్ రావు బృందానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గులాబీ కండువాలు తప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన కార్మిక సంఘ నేతలకు భవిష్యత్తులో అనుబంధ కార్మిక సంఘమైన టి బి జీ కే ఎస్ లో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మాజీ జెడ్పిటిసి పోశం నరసింహారావు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

# ఘనంగా నాచో డాన్స్ ఇనిస్టిట్యూట్ ప్రారంభోత్సవం

## ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు బోగాల శ్రీనివాస్ రెడ్డి

**భద్రాచలం ఆగస్టు 3 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం పట్టణం కూనవరం రోడ్డు నేతాజీ హాస్పిటల్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన నాచో డాన్స్ ఇనిస్ట్యూట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ కాంగ్రెస్ సీనియర్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి విచ్చేసి రిబ్బన్ కట్ చేసి డాన్స్ ఇనిస్టిట్యూట్ని ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గం లో అందరికీ సుపరిచితుడైన డాన్స్ మాస్టర్ దిలీప్ చేత నిర్వహించబడుతున్న ఈ ఇనిస్టిట్యూట్ మున్ముందు అభివృద్ధి చెంది భవిష్యత్తులో ఎంతోమంది కళాకారులను తయారు చేసి ఉన్నత స్థానంలో నిలబెట్టాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డ్యాన్స్ మాస్టర్స్ తమ్మల రాజేష్ కుమార్ ,సుందర్, కార్తీక్, నాగరాజు, రవి, శ్రీకాంత్, శ్యా%శీ%, దిల్లు మరియు తదితరులు పాల్గొన్నారు





# ఢిల్లీలో మంత్రి తుమ్మల బిజీ బిజీ

## ■ ప్రధాన్ మంత్రి ధన్-ధాన్య కృషి యోజన పథకంలో తెలంగాణ జిల్లాలను చేర్చాలి



**కొత్తగూడెం సెప్టెంబర్ 3 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర కలిసి వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను కలిసి రాష్ట్ర రైతుల సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి, వ్యవసాయశాఖ సెక్రటరి రఘునందన్ రావు, రెసిడెంట్ కమిషన్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

ప్రధాన్ మంత్రీ ధన్-ధాన్య కృషి యోజన పథకంలో తెలంగాణ జిల్లాలను చేర్చాలని, తెలంగాణకు ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం రూ.24,000 కోట్ల వార్షిక వ్యయంతో, ఆరు సంవత్సరాలపాటు అమలు చేయబోతున్న ఈ యోజన 36 కేంద్ర పథకాల సమన్వయంతో పాటు రాష్ట్ర పథకాలతో అనుసంధానం అవుతూ, ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని వినియోగించుకోవడం ద్వారా తక్కువ పనితీరు చూపుతున్న జిల్లాలకు విస్తృతంగా లాభం చేకూరుస్తుందని ప్రశంసించారు. ఉత్పాదకత పెంపు, పంటల వైవిధ్యీకరణ, నీటిపారుదల, నిల్వ, విలువవృద్ధి వంటి అంశాల్లో ఇది ఒక చారిత్రాత్మక పథకమని అన్నారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని నారాయణపేట, ములుగు, కొమురంభీం ఆసిఫాబాద్, సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడం జిల్లాలను ప్రధాన్ మంత్రీ ధన్-ధాన్య కృషి యోజన పథకం లక్ష్య జిల్లాల జాబితాలో చేర్చాలని అభ్యర్థించారు. ఈ జిల్లాలు వర్షాధార పద్ధతులపై అధికంగా ఆధారపడిన, తక్కువ ఉత్పాదకత కలిగిన, బలహీన రైతు వర్గాలను కలిగి ఉన్నాయి. కాబట్టి వీటిని ఈ పథకం లో చేర్చడం వలన తెలంగాణ రైతుల సంక్షేమమే కాకుండా దేశవ్యాప్తంగా ఆహార భద్రత, విలువవృద్ధి, ఉపాధి అవకాశాల పెంపుకు తోడ్పడుతుందని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం తన రాష్ట్ర పథకాలతో పూర్తి అనుసంధానం చేస్తూ, జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అగ్రికల్చరల్ యూనివర్శిటీలు భాగస్వామ్యంతో బలమైన జిల్లా స్థాయి ప్రణాళికలను సిద్ధం చేస్తుందని, అలాగే డిజిటల్ మానిటరింగ్ ద్వారా పారదర్శకతను నిర్ధారిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. ఆయిల్ పామ్ రైతుల రక్షణ, దిగుమతి సుంకం పునరుద్ధరణ నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్, ఆయిల్ పామ్ అమలు క్రమంలో తెలంగాణ చేసిన కృషిని వివరించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 1.06 లక్షల హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని, దేశంలోనే అత్యధిక విస్తీర్ణం తెలంగాణదేనని తెలిపారు. దాదాపు 72 వేల మంది రైతులు ఈ పంటపై ఆధారపడుతున్నారని గుర్తు చేశారు. అయితే, ఇటీవల క్రూడ్ పామ్ ఆయిల్ పై బేసిక్ కస్టమ్స్ డ్యూటీని 27.5 శాతం నుంచి 16.5 కి తగ్గించడం రైతులకు తీవ్ర సమస్యగా మారిందని, దీని వల్ల దేశీయ ధరలు క్షీణించి రైతులకు చెల్లించే ఫ్రెష్ ఫ్రూట్ బంచెస్ ధరలపై ప్రతికూల ప్రభావం చూపుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆయిల్ పామ్ గెలల టన్నుకు కనీస మద్ధతు ధర రూ. 25000 వచ్చేలా 2018లో ఉన్నట్లుగా 44 శాతం దిగుమతి సుంకాన్ని పునరుద్ధరించేలా చొరవ తీసుకోవాలని కోరారు.

**వ్యవసాయ యంత్రాలపై జీఎస్టీ మినహాయింపు కోసం విజ్ఞప్తి**

ఈ సందర్భంగా వ్యవసాయ యంత్రాలు, పరికరాలు, ఉద్యానవనాల కోసం మైక్రో ఇరిగేషన్ పరికరాలపై విధిస్తున్న 12 శాతం జీఎస్టీని పూర్తిగా మినహాయించాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయం, ఉద్యానవన రంగాలు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలుగా నిలుస్తున్నాయని, రైతులకు ఆధునిక యంత్రాలు మరియు నీటిపారుదల సాంకేతికత అందుబాటులో ఉంటే ఉత్పాదకత గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ యంత్రాలు, పరికరాలు, ఉద్యానవనాల కోసం మైక్రో ఇరిగేషన్ పరికరాలపై 12శాతం జీఎస్టీ విధించడం, రైతులపై తీవ్రమైన ఆర్థిక భారంగా మారిందని, ముఖ్యంగా చిన్న సన్న రైతులు ఆధునిక పరికరాలను కొనుగోలు చేయలేకపోతున్నారని మంత్రి గారు ఆందోళన వ్యక్తం చేశారు. ఫలితంగా, వ్యవసాయంలో యాంత్రీకరణ, ఆధునిక పద్ధతుల వినియోగం మందగిస్తుందని వివరించారు. రైతులపై ఆర్థిక భారం తగ్గించడానికి, ఆధునిక యంత్రాలను రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చేలా, చిన్న రైతులు కూడా సాంకేతికతను ఉపయోగించు కునేందుకు వీలుగా, ఉత్పాదకతను పెంచి దేశ ఆహార భద్రత మరింత బలపడేదిశగా ఉండాలంటే ప్రస్తుతం వ్యవసాయ యంత్రాలు, పరికరాలు, ఉద్యానవనాల కోసం మైక్రో ఇరిగేషన్ పరికరాలపై ఉన్న 12 శాతం జీఎస్టీని మినయించేలా చొరవ చూపించాలని మంత్రి లేఖ ద్వారా కోరారు.

**ఎరువుల సబ్సిడీ పెంపుపై విజ్ఞప్తి**

అదేవిధంగా ఫాస్ఫేటిక్ మరియు పొటాషిక్ ఎరువులపై సబ్సిడీ పెంపు అవసరాన్ని కేంద్ర మంత్రికి వివరించారు. ప్రస్తుతం న్యూట్రింట్ బేస్డ్ సబ్సిడీ విధానం వల్ల యూరియాపై ఎక్కువ సబ్సిడీ ఉన్నందున, రైతులు దానిని విస్తృతంగా వినియోగిస్తున్నారని, ఫలితంగా భూమిలో నత్రజని అధికమై, ఫాస్ఫరస్, పొటాషియం, సల్ఫర్ వంటి పోషకాల వినియోగం తగ్గిపోతుందని ఆయన వివరించారు. దీనివల్ల నేలలో పోషక సమతుల్యత దెబ్బతింటోందని, పంట దిగుబడులు కూడా దీర్ఘకాలంలో పడిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా, 4:2:1 నత్రజని, ఫాస్ఫరస్, పొటాషియం సిఫార్సు నిష్పత్తి పూర్తిగా చెడిపోయి 2018-19లో 6.6:2.6:1కి పడిపోయిందని, ఇది రైతులకు మరియు దేశ ఆహార భద్రతకు ప్రమాదకరమని గుర్తు చేశారు. తక్కువ ధరలో యూరియా లభించగా, అంతర్జాతీయ ధరల ప్రభావంతో ఫాస్ఫరస్, పొటాషియం ఎరువులు ఖరీదుగా మారుతున్నాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో రైతులు సమతుల్య ఎరువుల వినియోగం చేయలేకపోతున్నారని, దీని వల్ల నేల సారవంతత తగ్గి, పంటలలో పోషకాల శోషణ సరిగా జరగడం లేదని వివరించారు. అలాగే పర్యావరణానికి కూడా ప్రమాదకరమైన నైట్రేట్ లీచింగ్, గ్రీన్ హౌస్ గ్యాస్ ఉద్గారాలు పెరుగుతున్నాయని ఆయన అన్నారు. పాస్ఫరస్ , పొటాషియం , సల్ఫర్ వంటి పోషకాలపై సబ్సిడీ పెంచి యూరియాతో సమానంగా ధరలో సమతుల్యత తీసుకురావాలి. అంతర్జాతీయ ధరల మార్పులను దృష్టిలో పెట్టుకుని, సబ్సిడీ నిర్మాణాన్ని పునః సమీక్షించాలి. అన్ని ఎరువులపై ఏకరీతీ సబ్సిడీ విధానం తీసుకువచ్చి, సమతుల్య ఎరువుల వినియోగానికి ప్రోత్సాహం కల్పించి, వ్యవసాయం భవిష్యత్తు, భూమి సారవంతత మరియు దేశ ఆహార భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వీటన్నింటిపై కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ సానుకూలంగా స్పందించి, వీటిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.



## సాగర్ కాలువలో పడి మహిళా మృతి



**ఏన్కూరు, నవభూమి, సెప్టెంబర్ 3:** ప్రమాదవశాత్తు సాగర్ కాల్వలో పడి మహిళా మృతి చెందిన సంఘటన బుధవారం ఉదయం ఏన్కూరు లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ఏనుకూరులోని బీసీ కాలనీకి చెందిన దుగ్గిరాల శిరీష( 24) రోజువారి లాగానే ఉదయం సుమారు 9 గంటల ప్రాంతంలో బట్టలు ఉతకడానికి గ్రామ సమీపంలోని సాగర్ కాల్వ కి భర్త నాగరాజుతో బైక్ పై వెళ్ళింది. భార్య ఎంతకీ ఇంటికి రాకపోవడంతో భర్త ఫోన్ చేశాడు. ఫోన్ఎత్తకపోవడంతో అనుమానంతో భర్త ఎన్ఎస్పి కాలువ దగ్గరికి వెళ్లి చూడగా, బట్టలు, సెల్ఫోన్ కనిపించాయి. భర్త నాగరాజు వెంటనే గ్రామస్తుల సహాయంతో కాలువలో జారిపడ్డదేమోనని అనుమానంతో వెతుకుతుండగా, మధ్యాహ్నం 2గంటల సమయంలో రెగ్యులేటర్ సమీపంలో శవమై తేలింది. మృతురాలికి ఏడు, ఆరు, సంవత్సరాల వయసుగల తేజు, హర్షవర్ధన్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.భర్త నాగరాజు ఫిర్యాదు మేరకు ఎస్సై రఫీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వైయస్సార్ నగర్‌లో అన్నదానం



**భద్రాచలం ఆగస్టు 3 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం పట్టణంలోని వైఎస్ఆర్ నగర్ లో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా బుధవారం అన్న ప్రసాదం (అన్నదానం) కార్యక్రమం నిర్వహించారు. వైయస్సార్ నగర్ కాలనీ ప్రముఖులు గోదారవి గారి దంపతులు ఈ అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. కాలనీవాసులు, మహిళలు, పిల్లలు భక్తులు అధిక సంఖ్యలో ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. వైయస్సార్ నగర్ లో తొలిసారిగా నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి మహోత్సవాల విజయవంతంకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ఉత్సవ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు

## 23వ డివిజన్లో అన్న వితరణ



**ఖమ్మం, నవభూమి సెప్టెంబర్ 3:** వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బుధవారం 23 వ డీవిజన ముస్తఫానగర్ రొడ్డు నెం 2 రామలయం దగ్గర వినాయక మండపంలో నిర్వహించిన అన్న వితరణ కార్యక్రమాన్ని డీవిజన కార్పొరేటర్ షేక్ మక్బూల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అన్నదాతలు పొట్టబతిన తరుణ, శ్వేత దంపతులతొ కలసి హాజరైన భక్తులకు అన్నదాన వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో వినాయక మండప కమిటీ బాధ్యులు వడ్డెపలి వెంకటేశ్వర్లు, పి శీను, సిహెచ్ వెంకటేశ్వర్లు, పుల్కం రమేష పానుగంటి రవి, సామ లింగారెడ్డి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనం ఘాటు వద్ద ఐటిసి సేవలు ప్రశంసనీయం

- రోటి క్లబ్ ఇన్ భద్ర ప్రెసిడెంట్ కొనిశెట్టి రాంబాబు
- ఐటీసీ మేనేజర్ చంగల్ రావు






**భద్రాచలం ఆగస్టు 3 నవభూమి ప్రతినిధి:** రోటరీ క్లబ్ ఇన్ భద్ర, ఐటీసీ ఆధ్వర్యంలో భద్రాచలం గోదావరి నిమజ్జన ఘాటును భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా రెవిన్యూ అధికారులు పంచాయతీ పోలీస్ శాఖ మరియు వైద్య అధికారులు వాటర్ బోర్డు తగు చర్యలు చేపట్టారు. దీంతో పాటు ఇన్ భద్ర రోటరీ క్లబ్ సీనియర్ సభ్యులు, ప్రముఖ ఐటీసీ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ ఆర్థిక సహకారంతో గణేష్ నిమజ్జనంలో సేవలాందిస్తున్న సిబ్బంది, అధికారులకి ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 వరకు టీ,కాఫీలు, బిస్కెట్లు, వాటర్ బాటిల్స్ ఉచితంగా పంపిణీ చేసే స్టాల్ ని రోటరీ ఇన్ భద్ర ప్రెసిడెంట్ కొనిశెట్టి రాంబాబు బుధవారం ప్రారంభించారు ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ రోటరీ ఇన్ భద్ర, ఐటీసీ సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని వినాయకుని నిమజ్జనంకే కాకుండా శ్రీరామ నవమి, ముక్కోటికి ఇన్ భద్రా తరపున మాకు తోచిన సహాయం చేస్తూనే ఉన్నామని తెలిపారు. ఈ ప్రాంతం అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఇక్కడ ఒక నాలుగు క్రేన్లు ఇన్ భద్రా తరుపున అందించమని అదేవిధంగా ఉచితంగా బిస్కెట్లు,పాలు,వాటర్ బాటిల్, టీ,కాఫీ ప్రముఖ ఐటిసి కాంట్రాక్టర్ పాకాల దుర్గా ప్రసాద్ ఏర్పాటు చేసారని అన్నారు ఈ సందర్భంగా పాకాల దుర్గాప్రసాద్ కి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వెల్లడించారు. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం పవిత్ర గోదావరి నదిలో గణనాథులను నిమజ్జనం చేసేందుకు రాష్ట్ర నలుమూలల నుండి వచ్చే భక్తులకు సేవలు అందించే బాధ్యత ఈ ప్రాంత ప్రజలపై ఉంటుందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ ఇన్ భద్ర సెక్రటరీ చాంద్ భాష, ఐటీసీ మేనేజర్ చెంగల్ రావు, చంద్రశేఖర్, ఏగి మురళీకృష్ణ విశ్వనాథం, భద్రాచలం రోటరీ క్లబ్ ఉపాధ్యక్షులు షేక్ అజీమ్, మాధవరెడ్డి, సోమశేఖర్, మహేష్ రెడ్డి, ప్రసాద్, సుధాకర్ రెడ్డి, కే వెంకటేశ్వరరావు, మూర్తి, భద్రాచలం తహసీల్దార్, పంచాయతీ ఈవో తదితరులు పాల్గొన్నారు

# ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించాలి



**గుండాల సెప్టెంబర్ 3 నవభూమి:** గుండాల మండల కేంద్రంలో బుధవారం జరిగిన ఆదివాసి సంక్షేమ పరిషత్, వర్కింగ్ ప్రెసిడెంట్ పూనేం వసంత్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన అత్యవసర సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ గుండాల మండల అధ్యక్షులు పూనేం రమణబాబు పాల్గొని మాట్లాడారు. మా ఆదివాసి ఉద్యమ నాయకులు మాజీ ఎంపీ సోయం బాబురావుకి సోయీ లేదంటావా! ఆయనకు సోయీ ఉంది కాబట్టే దొడ్డిదారి దొంగలను తన తెలివితోటి ఎస్టీ జాబితా నుండి తొలగించడానికి ప్రయత్నిస్తున్నారు? కచ్చితంగా తొలగించబడతారు అతి తొందరలోనే కాసుకోండి చూద్దాం.! మా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కి తెలివి లేదంటావా! రాజ్యాంగ బద్ధంగా అన్ని డాక్యుమెంట్లను తీసుకొని, మీరు ఎస్టీ జాబితాలోకి పార్లమెంట్ ద్వారా రాలేదని స్పష్టంగా తెలుసుకొని తన తెలివితేటల తోటి మీ భర్తం పట్టడానికే సుప్రీంకోర్టులో కేసు వేశారు? చూద్దాం మీ అక్రమ ఆగడాలు ఎంతకాలం కొనసాగుతాయో? దొడ్డిదారి దొంగల తాటాకు చప్పట్లకు ఎవరు భయపడరని, మళ్లీ ఆదివాసి గుడాల నుండి లంబాడా ఉద్యోగులందర్నీ పారదోలడానికి సంసిద్ధంమవుతున్నామని తెలియజేస్తూ ఈ సమావేశంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల కార్యదర్శి గోగ్గేలా సుధాకర్, ఆదివాసీ సంక్షేమ పరిషత్ సీనియర్ నాయకులు ముల్కం హనుమంత్, జబ్బ కుమార్, జబ్బ సుదర్శన్, వజ్జ రవీందర్, పూనేం దాస్, పూనేం చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు







**ఖమ్మం క్రైం, నవభూమి సెప్టెంబర్ 3 :** సైబర్ జాగ్రుక్త దివస్ లో భాగంగా బుధవారం సైబర్ క్రైమ్ డి.ఎస్.పి. సిహెచ్.ఆర్.వి. ఫణీందర్ సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ప్రియదర్శిని ఇంజనీరింగ్, కవిత డిగ్రీ కాలేజ్ లలో జరిగిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆర్టిఏ ఈ చలనా ఫ్రాడ్, ఫేక్ ప్రొఫైల్ స్కామ్ , ఫేక్ కస్టమర్ కేర్ సర్విస్ ( ఆన్లైన్ బుకింగ్స్ ), పిఎం కిసాన్ యోజన,. ఏపికే ఫ్రాడ్, పార్ట్ టైమ్ /మీషో ఫ్రాడ్ వంటి నకిలీ మొబైలు అప్లికేషన్స్, లింకులు వంటివి వాట్సప్, టెలిగ్రామ్ లాంటి సోషల్ మీడియా ద్వారా ప్రజలకు పంపి ఈ పథకం ద్వారా లాభాలు పొందుతారని ప్రలోభపెడతారని, ఒకసారి అప్లికేషన్ ఇనస్టాల్ చేసిన తరువాత వినియోగదారుడి ఫోన్ లో గల లు, ఓటిపిలు వస్తాయి వాటి ద్వారా బ్యాంకువివరాలు తెలుసుకొని చోరీ అవుతున్నాయన్నారు., వీటి మీద దేశం లో పలు కేసులు నమోదు అయ్యాయని తెలిపారు . వాట్సప్ లో అనుమానాస్పద లింకులు క్లిక్ చెయ్యరాదని , ఓటపి లు ,బ్యాంక్ వివరాలు షేర్ చేయవద్దు అని తెలిపారు . సైబర్ నేరస్తులు పార్ట్ టైమ్ ఉద్యోగాల పేరుతో సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ద్వారా,తక్కువ సమయం లో, ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అని , నమ్మకం కలిగిస్తారని , అనధికార లింకులు , గ్రూప్ లు , ఏపీకె ఫైల్ ల పై నమ్మకం పెట్టుకోవద్దు అని , ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయితే వెంటనే 1930 కి కాల్ చేసి కంప్లయింట్ చేయాలని సూచించారు . ఈ కార్యక్రమములో , సైబర్ క్రైమ్ డిఎస్పి సి హెచ్.ఆర్.వి. ఫణిందర్ గారు , ఎస్. ఐ లు జి.రంజిత్ కుమార్ , ఎం. విజయ్ కుమార్ హెడ్ కానిస్టేబుల్ ఎం ప్రసాద్, కానిస్టేబుళ్లు . ఎం నాగేశ్వర రావు , పి. సుప్రియ మరియు ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్స్ పాల్ గోపాల్, కవిత డిగ్రీ కాలేజ్ ప్రిన్స్ పాల్ రోజా రాణి, ఆయా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ టీచర్లకు పదోన్నతులు ఇవ్వాలి: టిపిటిఎఫ్ డిమాండ్



**ఏనుకూరు, నవభూమి, సెప్టెంబర్ 3 :** గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్లు, ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్ల పోస్టులకు పదోన్నతులు కల్పించాలని తెలంగాణ ప్రోగ్రెస్ టీచర్స్ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి టి వెంగలరావు జిల్లా కార్యదర్శి గరిక శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. బుధవారం ఏన్కూర్ మండలంలోని జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతో పాటు జన్నారం, జడ్పీహెచ్ఎస్ ఏన్కూర్, కేజీబీవీ ఏన్కూర్, జడ్పీ జిఎస్ఎస్ ఏన్కూర్, యుపిఎస్ రేపల్లెవాడ పాఠశాలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు అన్ని కేడర్ వారికి పదోన్నతులు కల్పించాలని, పిఈటి, పండిట్లను అప్ గ్రేడేషన్ చేయాలని, సిఆర్టి లను రెగ్యులర్ చేయాలని, అసంబద్ధత జీవో నెంబర్ 25 ను సవరించాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు పెండింగ్ బిల్లులన్నీ క్లియర్ చేయాలని. కేజీబీవీ ఉపాధ్యాయుల సమ్మె కాలపు జీతాన్ని మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏన్కూరు మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు టి.వెంకటప్పయ్య .నరసయ్య , కార్తీక్, వినోద తదితరులు వారు పాల్గొన్నారు.

# రోడ్ యాక్సిడెంట్లో ఓ మహిళ మృతి



**మణుగూరు సెప్టెంబర్ 3 నవభూమి ప్రతినిధి:** మణుగూరు రోప్ వే సమీపంలో ప్రధాన రహదారి పై ఆటోను ఢీకొట్టిన కారు. క్షతగాత్రులు పినపాక ఈ బయ్యారం గ్రామానికి చెందిన కోడి రెక్కల సావిత్రిగా గుర్తింపు. భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలింపు. తమ బంధువులు ప్రసవించగా పరామర్శించేందుకు బూర్గంపాడు వెళుతున్న క్రమంలోఈ సంఘటన జరిగినట్టు ఈ సంఘటనకు సంబంధించిన గుర్తు తెలియని వాహనం కోసం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

# చల్లా వెంకటరెడ్డి పటేల్‌కు ఘన నివాళి

**చింతకాని, నవభూమి, సెప్టెంబర్ 3:** మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామానికి కాంగ్రెస్ నాయకులు చల్లా భద్రారెడ్డి తాతగారు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ పోలీస్ పటేల్, వెంకట్ రెడ్డి పటేల్ వివిధ పార్టీల నాయకులు ఘన నివాళులర్పించారు. బుధవారం గ్రామంలో జరిగిన చల్లా వెంకటరెడ్డి పటేల్ దశ దినకర్మ కార్యక్రమానికి సిపిఐ జిల్లా నాయకులు జితేందర్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి, దూసరి గోపాలరావు, సిపిఐ మండల నాయకులు మండే రామలింగయ్య, సిపిఎం నాయకులు వత్సవాయి జానకి రాములు, కాంగ్రెస్ మండల నాయకులు మదుపల్లి భాస్కర్, నూతలపాటి వెంకటేశ్వర్లు, ఓర్సు వీరభద్రం, ఇనుకుళ్ళ నాగసూరారెడ్డి, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆనం ప్రభాకర్ రెడ్డి, నాయకులు అలవాల జనార్ధన్ రావు, దారాగాని రామారావు, నూతలపాటి వెంకటేశ్వర్లు, బందెల నాగార్జున, వంగూరి రమేష్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



## ఐటిఐ కాలేజీ వంద పడకల ఆసుపత్రి ప్రయాణికులకు

# మంజూరైన నూతన బస్టాండ్ తక్షణమే ఏర్పాటు చేయాలి

- తిరుమలాయపాలెం మండలంలో 254వ గల సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో మంజూరైన ఐటిఐ కాలేజీ వంద పడకల ఆసుపత్రి ప్రయాణికులకు మంజూరైన నూతన బస్టాండ్ తక్షణమే ఏర్పాటు చేయాలి
- మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద అఖిలపక్షం పార్టీల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు
- బిసీపీఐఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను డిమాండ్



**తిరుమలాయపాలెం నవభూమి సెప్టెంబర్ 03 -** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో 254వ సర్వే నెంబర్ లో ఉన్నా ప్రభుత్వ భూమిలో మంజూరైన ఐటిఐ కళాశాల నిర్మించాలని కోరుతూ అఖిలపక్షాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు తిరుమలాయపాలెం మండల కేంద్రంలో 254 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమి ప్రభుత్వ భూమి ఉన్నదని అఖిలపక్షాల ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించిన ఫలితంగా ప్రభుత్వం ఎమ్మార్వో ఇది ప్రభుత్వ భూమిని బోర్డు పెట్టడం జరిగింది కానీ ఇంతవరకు దానికి హద్దులు నిర్వహించకుండా ఆక్రమించిన వారిపై చర్య తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు ఈ యొక్క విషయంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి అఖిలపక్షాల ఆధ్వర్యంలో విన్నవించడం జరిగింది. అందుకు స్పందించిన మంత్రి ఆ యొక్క ప్రభుత్వ భూమిలో ఐటిఐ కళాశాల నిర్మిస్తామని హామీ ఇచ్చారు కానీ ఇంతవరకు అది కార్యం రూపం దాల్చకపోవడం వల్ల ఈరోజు అంబేద్కర్ విగ్రహం దగ్గర అఖిలపక్షాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ యొక్క రిలే నిరాహార దీక్షలను ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను బీఎస్పీ పాలెం డివిజన్ అధ్యక్షుడు ఎన్నబోయిన రమేష్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నామ ప్రసాద్ టిఆర్ఎస్ మండల నాయకులు గంట కృష్ణ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చింతిరాల నాగభూషణం పాల్గొని ప్రసంగించారు వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ఈ యొక్క సమస్యపై పోరాడుతున్న ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టినప్పుడు కూడా దాంట్లో కాలేజీ నిర్మించకపోవడం అన్యాయమని ఈ యొక్క కాలేజీని ఎక్కడో అడవిలో ఊరికి దూరంగా నిర్మించాలని చూడటం అన్యాయమని రోడ్డు పక్కన ప్రభుత్వ భూమిలో నిర్మిస్తే మండలానికి అన్ని గ్రామాలకు సెంటర్ గా ఉండటం విద్యార్థులు కూడా ఎక్కువగా కాలేజీలో చేరే అవకాశం ఉన్నది ఈ యొక్క విషయంపై అనేకసార్లు మంత్రిగారితో చర్చించిన ఇంతవరకు ఆ కాలేజీ నిర్మించ పోవటం అన్యాయమని ఇప్పటికైనా రెవెన్యూ శాఖ మంత్రి చొరవ తీసుకొని ఆ యొక్క కాలేజీ నిర్మించి విద్యార్థి లోకానికి అందుబాటులో ఉండే విధంగా చర్య తీసుకోవాలని వారన్నారు అట్లాగే మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని ఎండిఓ ఆఫీస్ ఖాళీ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని పబ్లిక్ టాయిలెట్ నిర్మించాలని ఎస్బిఐ బ్యాంక్ బ్రాంచ్ ఏర్పాటు చేయాలని బస్ స్టాండ్ ఏర్పాటు చేయాలని హాస్పటల్లో మాత శిశు కేంద్రాన్ని మంజూరు చేయాలని సంతకు రెండు ఎకరాల స్థలం ఏర్పాటు చేయాలని మండల కేంద్రంలో 130 మందికి పట్టాలిచ్చి పొజిషన్ చూపించడం లేదని ఎస్సీ కమ్యూనిటీ ఫంక్షన్ హాల్ నిధులు కేటాయించాలని ఆగిపోయిన షాదీ ఖానా పనులను ప్రారంభించాలని అనేక విషయాలపై ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన పరిష్కారం కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా స్పందించి ఒక సమస్యల పరిష్కరించాలని లేనియెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన నిర్మించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం నాయకులు దాసరి మహేందర్ నరుసుల వెంకటేష్ కొలిచలం స్వామి పూలబోయిన ముత్తయ్య బీఎస్పీ నాయకులు కొమ్ము పుల్లయ్య పూలే నల్లటి శంకర్ టిఆర్ఎస్ నాయకులు గుగ్గిల అశోక్ చామకూరి చిట్టి ఆర్మీ రవి ఎమ్మార్పీఎస్ నాయకులు నాగభూషణం వీరయ్య నేలమరి ఏసుబాబు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద మండల నాయకులు ఆర్యంపుల వెంకన్న వీరస్వామి కొమ్ము నాగేశ్వరరావు కే ఉప్పలయ్య కె రాంబాబు కొలిచలం స్వామి కొమ్ము రాంబాబు కొమ్ము ఉప్పలయ్య పోలేపొంగు మల్చూర్ మట్టే నాగేశ్వరరావు పోలేపొంగు వెంకటేశ్వర్లు కొత్త వెంకన్న నమిలే బాబురావు వివిధ గ్రామాల నాయకులు పార్టీ సంఘాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సుబ్లేడులో

# అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన నరేష్ రెడ్డి









**తిరుమలాయపాలెం నవభూమి సెప్టెంబర్ 03-** నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సుబ్లేడ్ గ్రామంలోని చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామాల్లో వినాయక మండపాల వద్ద ప్రభుత్వం ఉచిత విద్యుత్తును ఇవ్వడం సంతోషకరమన్నారు అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఛత్రపతి శివాజీ యూత్ ఈ కార్యక్రమం చేయటం అభినందనీయమన్నారు ప్రతి ఒక్కరూ దైవభక్తిని అలవర్చుకోవాలని సూచించారు అనంతరం పవర్ కమిటీ ఆధ్వర్యంలో పాలకి వినాయక సేవలో భక్తులతో పాటు ఆయన పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సుబ్లేడు మాజీ ఉపసర్పంచ్ బత్తుల వెంకటనారాయణ సంగ బత్తుల సుమన్ రెడ్డి మందడి రవికాంత్ రెడ్డి గడ్డం కరుణాకర్ రెడ్డి కమిటీ సభ్యులు కోటయ్య వేణు భరత్ మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# హనుమంతుని గుడి లేని గ్రామం ఉండొచ్చేమో

# ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామం ఉండదు

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు
- పేదరికం నిర్మూలనకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం
- విద్యతో పేదల జీవితాలు మారతాయి
- ఏటీసీ కేంద్రాలలో నైపుణ్య శిక్షణ ఉపాధి అవకాశాలు కల్పన
- చంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామంలో బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి










**కొత్తగూడెం సెప్టెంబర్ 3 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో హనుమంతుని గుడి లేని గ్రామం, గూడెం ఉండొచ్చు గాని, ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామం ఉండదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి వాకాటి శ్రీహరి, రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిలు బలరాం నాయక్, రామ సహాయం రఘు రాంరెడ్డిలతో కలిసి బుధవారం పర్యటించారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి కి కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పి బి. రోహిత్ రాజు ఘన స్వాగతం పలికారు.

చంద్రుగొండ బెండలపాడు గ్రామంలోని పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని ఇందిరమ్మ ఇండ్ల పైలాన్ ను ఆవిష్కరించి లబ్ధిదారులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం చంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ బీజం ఖమ్మం జిల్లాలో ఏర్పడిందని, ఉద్యోగాలు, నిధులు, నీళ్ళు మాకు కావాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు రాష్ట్రానికి ఒక దారి చూపించారని సీఎం తెలిపారు. గూడెంలో పేద మహిళలు గత పది సంవత్సరాలుగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఆశగా ఎదురు చూశారని, గత పాలకులు వారి ఆశలను వమ్ము చేశారని అన్నారు.

పేదల ఆత్మగౌరవం నిలబెట్టాలని ఆనాడు డాక్టర్ వైయస్సార్ సుదీర్ఘ పాదయాత్ర చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్ల పథకం సాచురేషన్ పద్ధతిలో అమలు చేశారని, 10 సంవత్సరాల కాలంలో 25 లక్షల ఇండ్లు పూర్తి చేశారని అన్నారు. హనుమంతుని గుడి లేని గ్రామం, గూడెం ఉండొచ్చు గాని, ఇందిరమ్మ ఇండ్లు లేని తండా, గూడెం, గ్రామం ఉండదని అన్నారు. పట్టణ ప్రాంతాలలో రాజీవ్ స్వగృహ పేరుతో ఇండ్లు అందించడం జరిగిందని అన్నారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేయాలని కష్టపడే తత్వం ఉన్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కు హౌసింగ్ శాఖ బాధ్యతలు అప్పగించానని అన్నారు. రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ శాఖ బాధ్యతలు కూడా వారికి అప్పగించామని అన్నారు. నేడు లక్షలాది రైతుల భూ సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కరించడమే కాకుండా, 4.5 లక్షల మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడంలో మంత్రి పొంగులేటి కీలక పాత్ర పోషించారని అన్నారు. నిరుపేదల కళ్ళలో ఆనందం చూస్తే చాలా సంతృప్తి ఉందని, జూబ్లీహిల్స్ లో తన ఇంటి గృహప్రవేశం నాడు ఉన్న సంతోషం కంటే నేడు పేద ప్రజల గృహప్రవేశం చూస్తుంటే ఇంకా ఎక్కువ ఆనందం కలిగిందని సీఎం తెలిపారు. రాష్ట్రమంతా అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేస్తే, అశ్వారావుపేట లో మాత్రం 4500 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. పేదరికం తమకు ఎక్సర్షన్ కాదని, జీవన విధానంలో ఒక భాగం అని, పేదరికం తరమాలని తాము కృషి చేస్తున్నామన్నారు. గత పాలకుల హయాంలో రేషన్ కార్డు జారీ లేదని, కనీసం కొత్త పేర్ల నమోదు కూడా చేయలేదని సీఎం విమర్శించారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లుఅందించామని అన్నారు.

గతంలో పేదలకు దొడ్డు బియ్యం సరఫరా చేస్తే నేడు తమ ప్రభుత్వం సన్న బియ్యం అందిస్తుందని అన్నారు. బి ఆర్ ఎస్ ప్రతిపక్ష పార్టీ ఫ్యామిలీ పంచాయతీలలో తమను లాగవద్దని, పేదలకు రేషన్ కార్డుల పంచే కార్యక్రమంలో బిజీగా ఉన్నామని సీఎం తెలిపారు. ఇంటి పెద్ద లేదా కుల పెద్ద వద్ద పంచాయతీ తేల్చుకోవాలని సూచించారు.

25 లక్షలకు పైగా రైతులకు 20 వేల 600 రూపాయలతో రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేసామని, 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని అన్నారు. గత 20 నెలల కాలంలో లక్షా 4 వేల కోట్ల రూపాయలు రైతుల సంక్షేమం కోసం ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. 50 లక్షల పైగా పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. పేదల తలరాతను మార్చేందుకు విద్య చాలా కీలకమని, ప్రస్తుత సంవత్సరం విద్య రంగంపై 40 వేల కోట్ల వరకు ఖర్చు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని అన్నారు. 100 నియోజకవర్గాలలో 20 వేల కోట్లు పైగా ఖర్చు చేస్తూ యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను నిర్మిస్తున్నామని, 40 శాతం డైట్ చార్జీలు,200 శాతం కాస్మోటిక్స్ చార్జీలను పెంచడం జరిగిందని అన్నారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లను ఏర్పాటు చేసి నాణ్యమైన నైపుణ్య శిక్షణ అందించి మంచి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు. పేదలు చదువుకునేలా స్థానిక ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని అన్నారు. యువత చదువు పై దృష్టి పెట్టాలని, మనం పది మందికి సహాయం చేసేటట్లు ఎదగాలని, దానికి విద్య చాలా అవసరమని అన్నారు. రాబోయే 10 రోజులలో నియోజక వర్గాల వారీగా ఎంపీలను, ఎమ్మెల్యేలను పిలిచి పరిష్కరించాల్సిన సమస్యలపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను, ఇంచార్జి మంత్రి వర్యులను ఆదేశించారు.

జిల్లా ఇంచార్జి మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ గత పాలకులు పేద ప్రజలను డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట మోసాలకు గురి చేశారని విమర్శించారు. గతంలో వైఎస్సార్ హయాంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందించారని తెలిపారు. ప్రస్తుతం అదే తరహాలో మన రేవంతన్న గూడు లేని పేదలకు ఇండ్లు నిర్మించి ఇస్తున్నారని ఆయన తెలిపారు. ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా ఎమ్మెల్యేలు, మంత్రులు పనిచేస్తున్నామని అన్నారు. గత పాలకులు అప్పు కుప్పలు చేసినప్పటికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు.

రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదల ఆత్మ గౌరవాన్ని కాపాడే దిశగా ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తుందని అన్నారు. మొదటి ఏడాది ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గిరిజన నియోజకవర్గాలలో అదనపు ఇండ్లు మంజూరు చేయాలని అశ్వారావుపేటకు 1000 ఇందిరమ్మ ఇండ్లను అధికంగా అందించామని, ఐటీడీఏ పరిధిలో 25 వేల ఇండ్లు, చెంచుల ఉప కులాల వారికి 13 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. 22 వేల 500 కోట్ల రూపాయలు మొదటి విడతలో ఖర్చు చేస్తూ పేదలకు ఇండ్లు నిర్మిస్తున్నామని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఖాతాలలో డబ్బులు జమ చేస్తున్నామని అన్నారు. 2004 నుంచి 2014 మధ్య సమయంలో వైఎస్ఆర్ హయాంలో 23 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, అదే విధంగా ప్రస్తుతం కూడా అర్హులైన చివరి పేద వారి వరకు రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.

కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మొదటి సంవత్సరం 24 వేల కోట్ల రుణాలు పంపిణీ చేసిందని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ సరఫరా, సన్న బియ్యం సరఫరా, 7 లక్షల నూతన రేషన్ కార్డుల జారీ, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, 21 వేల కోట్ల రుణమాఫీ, 9 రోజులలో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ చేసామని అన్నారు. ప్రజా ప్రభుత్వం బేషజాలకు పోకుండా గత పాలకులు దత్తత తీసుకున్న వాసాలమర్రి, చింతమడక గ్రామాలకు కూడా అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందిస్తుందని అన్నారు. ఖమ్మం ఎంపి రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ 55 లక్షల మంది పేద కుటుంబాలకు జీరో కరెంట్ బిల్లు వస్తుందని, 4 వేల కోట్ల సంవత్సరానికి ఖర్చు చేస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, 14 వేల కోట్లతో సన్న బియ్యం, 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ, రైతు భరోసా పథకం అమలు వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రజా ప్రభుత్వ హయంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు

అశ్వారావు పేట ఎమ్మెల్యే ఆది నారాయణ మాట్లాడుతూలి నేడు ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రియతమ నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రావడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు పేదలకు చేరాయని అన్నారు. చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లను పైలెట్ ప్రాజెక్టు క్రింద మంజూరు చేశామని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా తన నియోజకవర్గం పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి ముందు ఉందు ఉందన్నారు.

కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు మాట్లాడుతూ సీఎం రేవంత్ నిప్పు కణిక, పోరాట యోధుడని కితాబిచ్చారు ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అనేక పోరాటాలు చేసిన ముఖ్యమంత్రి పరిపాలన వచ్చిన తర్వాత సంయమనం కోల్పోకుండా ప్రజాస్వామ్య బద్ధంగా పాలన సాగిస్తున్నారని అన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, అర్జి పెట్టుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు, పేదలకు సన్న బియ్యం సరఫరా, రైతు రుణమాఫీ,రైతు భరోసా వంటి అనేక హామీలను నెరవేర్చడం జరిగిందని అన్నారు.

సీతారామ ఎత్తిపోతల పథకంపై దృష్టి పెట్టి సాగునీటి సరఫరా పెంచాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. గిరిజనులు, ఆదివాసీలు, నిరుపేదలు సాగు చేసుకుంటున్న అడవి భూములకు పట్టాలు అందించాలని అన్నారు. కొత్తగూడెం జిల్లా కేంద్రానికి బస్టాండ్ మంజూరు చేయాలని, భద్రాద్రి ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, మాలోతు రాందాస్ నాయక్, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హౌసింగ్ ఎండి. విపీ గౌతం, అదనపు కలెక్టర్ లు, మృణాల్ శ్రేష్ట, స్వయం సహాయక సంఘ సభ్యులు, ప్రజలు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రుపాలెంలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన అధికారులు



**ఎర్రుపాలెం, నవభూమి, సెప్టెంబర్ 3:** మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ విజయచంద్ర మండల విద్యాశాఖ అధికారి మురళీ మోహన రావుబుధవారం పరిశీలించారు.విద్యార్థు లతో కలిసిభోజనం చేశారు.ఈ సందర్భం గా స్పెషల్ ఆఫీసర్ మధ్యాహ్న భోజన కార్మికులకు కొన్ని సూచనలు చేశారు. ప్రతివిద్యార్థి పాఠశాలలో భోజనం చేయా లని ఎవరు ఇంటి వద్ద నుండి క్యారేజీలు తెచ్చుకోకూడదని తెలియజేశారు.విద్యా ర్థులకు అందించే భోజనం రుచికరంగా చేయాలని సూచించారు.విద్యార్థుల తల్లి దండ్రులతో మాట్లాడి విద్యార్థులందరూ పాఠశాలలోనే భోజనంచేసే విధంగా చేయా లనిపాఠశాల హెచ్ఎం జీవీఎం నాగరాజు కి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

## కొండాయిగూడెం రెవిన్యూలో పంటల నమోదు కార్యక్రమాన్ని పరిశీలించిన ఏవో తారా దేవి



**కామేపల్లి, నవభూమి,సెప్టెంబర్ 3 :** కామేపల్లి మండలం కొండాయిగూడెం రెవెన్యూ పరిధిలో పంటల నమోదు కార్యక్రమాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారా దేవి బుధవారం పరిశీలించారు.అనంతరం రైతులకు ఆమె పలు సూచనలు చేశారు. కామేపల్లి, కొమ్మినేపల్లి, కొత్తలింగాల, మద్దులపల్లి, ముచ్చర్ల, పొన్నెకల్లు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులను రైతులు సంప్రదించి సాగు చేసిన పంటల వివరాలను,సర్వే నెంబర్లు వారీగా పంటలను నమోదు చేయించు కోవాలని కోరారు.అదే విధంగా ఈ సంవ త్సరం డిజిటల్ క్రాప్ బుకింగ్ ద్వారా పం ట నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. పత్తి, వరి, పెసర, కంది, ఉద్యానవన పంటల అమ్మకాలు జరిపేటప్పుడు ఆ న్లైన్ లో నమోదు తప్పనిసరి చేసినందు న పంట నమోదు చేసుకోవాలని కోరారు . రైతు భరోసా కి తప్పనిసరి చేసినందున, రైతులందరూ కూడా పంట నమోదును తప్పనిసరిగా చేయించుకోవాలని అన్నారు .ఈ పంట నమోదు కార్యక్రమం వచ్చేనెల 25లోపు చేయించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొమ్మినేపల్లి క్లస్టర్ ఏఈఓ బి.భాస్కర్, రైతు ధరావత్ సురేష్ పాల్గొ న్నారు

## బిఆర్ఎస్ నేత కేటీఆర్‌ను కలిసిన లకావత్ గిరిబాబు

**జూలురుపాడు,సెప్టెంబర్ 03 (నవభూమి ప్రతినిధి)** బి ఆర్ ఎస్ పార్టీ వైరా నియోజక వర్గ ముఖ్య నాయకులు లకావత్ గిరిబాబు భద్రాద్రి జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు తో కలిసి బుధవారం పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామారావును ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. వైరా నియోజకవర్గంలో పార్టీ స్థితిగతులపై చర్చించారు. నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడానికి నిత్యం పార్టీ



శ్రేణులకు అందుబాటులో ఉండాలని, ప్రజా సమస్యలపై స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబి జెండాను ఎగురేయాలని అత్యధిక స్థానాల గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు.

# పంచాయతీ కార్మికుల వేతనాలను వెంటనే విడుదల చేయాలి

## ■ సిఐటియు డిమాండ్



**ఎర్రుపాలెం,నవభూమి,సెప్టెంబర్ 3:** గ్రామా లలో నిత్యం పారిశుద్ధ్యం పనులు చేస్తూ ప్రజలు రోగాలబారిన పడకుండా కాపాడు తున్న పంచాయతీ కార్మికులతో ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించుకుంటుందని వారి వేతనాలను వెంటనే విడుదల చేయాలని సిఐటియు కార్మిక సంఘం నాయకులు మద్దాల ప్రభాకరరావు డిమాండ్ చేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయ సూపర్డెంట్ కు సిఐటియు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులతో కలిసి వేతనాలను వెంటనే విడుదల చేయాలని బుధవారం వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకువచ్చిన మల్టీపర్పస్ విధాన%శీ% కార్మికులహక్కులను కాలరాసేది గా ఉందన్నారు.రెండు నెలల నుంచి కార్మికులకు వేతనాలు రావటం లేదని కార్మికుల కుటుంబ పోషణకు అప్పులు చేసి జీవనం కొనసాగించాల్సి వస్తుందని వెంటనే వేతనాలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వేతనాలు నెలవారి అందక కుటుంబాలు అవస్థలు పాలవుతున్నాయనిఆవేదన వ్యక్తపరిచా రు.పంచాయతీలకు పాలకవర్గాలు లేక పోవడంతో నిధులురాక పారిశుద్ధ్యపనులు మరమ్మతులు చేయక గ్రామపంచాయతీ లు ప్రజలనుండి ఈసడింపులకు గురవు తున్నాయని అన్నారు. పోరాటాలతోనే కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత సాధించ వచ్చని పిలుపునిచ్చారు. పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు గంతాల నాగేశ్వరరావు, కలపాల రవి,పెద్ద మల్ల శ్రీనివాసరావు, దూదిగం శ్రీనివాసరావు ,గోపాల్ రావు,బొక్క నాగేశ్వరరావు, బాజీ, లాలు,అనీల్,జమలయ్య తదితరులు పాల్గొన్నారు

# మా భూములను మాకు అప్పగించండి

**ఎర్రుపాలెం,నవభూమి,సెప్టెంబర్ 3 :** మండలపరిధిలోనిజమలాపురం రెవెన్యూ లోని తొమ్మిదవ సర్వేనెంబర్లో గతంలో ప్రభుత్వం మా కుటుంబ సభ్యులకు ఇచ్చిన భూములపై మాకు హక్కులు కల్పించి భూములు మాకుఅప్పగించాలని సైన్మెంట్ భూముల లబ్ధిదారులు బుధ వారం తాసిల్దార్ మన్నె ఉషా శారదకు వినతిపత్రం అందించారు.తమ కుటుంబ సభ్యులు11మందికి గత 40 సంవత్స రాల క్రితం ప్రభుత్వం సర్వేనెంబర్ 9 లో అసైన్మెంట్ పట్టాలు అందించిందని దానిని తమ కుటుంబసభ్యులే సాగు చేసుకుంటు న్నారని తెలిపారు.అప్పట్లోఈ ప్రాంతంలో నాటు సారా తయారీదారులు బట్టీలు పెట్టి సారా కాసేవారని,ఎక్సైజ్ సిబ్బంది వచ్చేటప్పటికి పారిపోయే వారిని ఎక్సైజ్ సిబ్బందిమమ్మల్ని దీనిలో భాగస్వాము లు చేస్తూ భయపెట్టేవారని అన్నారు. అప్పటి నుండి ఈ భూముల్లో పంటలు వేయకుండా అటు వెళ్లడానికి భయపడే వాళ్ళమని తెలిపారు.అంతేకాక అడవి ప్రక్కన కావడంతో అడవి జంతువుల భయంతో, కోతుల బెడదతో దాన్లో ఏటు వంటి పంటలువేయకుండా పశువుల మేతకు ఉపయోగించుకుంటున్నామని తెలిపారు.అంతేకాక మా భూములు పక్కన స్మశాన వాటిక ఉండటం కూడా భయంగా ఉండేదని వినతి పత్రంలో తెలిపారు.గత కొంతకాలంగా అటవీశాఖ అధికారులు తమ భూములను అటవీ భూములతో కలిపి దానికి స్టంచి(గొయ్యి) హద్దుఏర్పాటు చేశారు.ఇటీవల ప్రభుత్వం ఈ ప్రాంతంలో పర్యాటక రంగంను అభివృద్ధి చేయడం కోసం అటవీశాఖ ఆక్రమించుకున్న మా భూములను కూడా పర్యాటక శాఖకు అప్పగించారు.మా నిరు పేదలకు ప్రభుత్వం అసైన్మెంట్ ద్వారా ఇచ్చిన



భూములను తమకే అప్పగించి న్యాయంచేయాలని కోరారు.వినతిపత్రం అందించినవారిలో నాగభూషణం,గద్దల జమలయ్య,మేషపోగు శ్రీనివాసరావు, బాలయ్య,గద్దల వెంకటేష్,అజ్మీరా వెంకటేశ్వర్లు,బోజెండ్ల వెంకటేశ్వరరావు, బత్తిన మీరా,ఎల్లావుల వెంకటేశ్వరమ్మ తదితరులు ఉన్నారు.

# ఇల్లెందు నుండి సిఎం రేవంత్ రెడ్డి సభకు

## జెండా ఊపి సిఎం సభకు జనాన్ని తరలించిన కోరం లక్ష్మి



**ఇల్లెందు రూరల్ సెప్టెంబర్ 3 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలంపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల సందర్భంగా బుధవారం జరిగిన ముఖ్యమంత్రి సభకు ఇల్లెందు అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆద్వర్యంలో జనాన్ని భారీగా తరలించారు. ఆర్టీసీ బస్సుల్లో, సొంత కార్లలో, టాటా మ్యాజిక్ లలో జనం తరలివెళ్లారు. మండలంలోని బొజ్జాయిగూడెం వద్ద ఎమ్మెల్యే కోరం కనకయ్య సతీమణి కోరం లక్ష్మి జనంతో వెళ్ళే ఆర్టీసీ బస్సులకు జెండా ఊపి ప్రారంభించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపుమేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు ఇల్లెందు నుండి భారీగా జనాన్ని తరలించినట్లు ఈ సందర్భంగా కోరం లక్ష్మి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, సొసైటీ అధ్యక్షులు మెట్ల కృష్ణ, మాజీ ఎంపిపి మోకాళ్ళ వెంకటమ్మ, మండల మాజీ వైస్ ఎంపిపి మండల రాము, మాజీ మున్సిపల్ చైర్మన్ లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, యదళ్ళపల్లి అనసూయ, మండల





కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులి సైదులు, లారీ యజమానుల అధ్యక్షులు నేలవెల్లి నర్సింహారావు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్‌లు వారా రవి, నవీన్, ఆజాం తదితరులు పాల్గొన్నారు

# డేటా ఎంట్రీ పోస్ట్ కొరకు దరఖాస్తులకు ఆహ్వానం

## ప్రిన్సిపాల్ జి రాజసమయ్య



**భద్రాచలం ఆగస్టు 3 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం పట్టణం మైనార్టీ గురుకుల పాఠశాలలో డేటా ఎంట్రీ ఆపరేటర్ డీఈవో పోస్ట్ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రాజాసమ్మయ్య కోరారు ఆసక్తి గల అభ్యర్థులు డిగ్రీ కంప్యూటర్. పి జి డి సి ఏ తో పాటు అనుభవం గల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును అభ్యర్థులు తమ దరఖాస్తులను బయోడేటా తో పాటు విద్యా అర్హత నకలు. ఆధార్ కార్డు నకలు. రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలను నేరుగా పాఠశాలలో ఈ 4 -9-25 నుండి 6-9-25 వరకు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 4 గంటల లోపు సమర్పించగలరని కోరారు. ఇతర వివరాలకు 83742463 71 ఫోన్ నంబర్ లొ సంప్రదించగలరు కోరారు.

# డిప్యూటీ సీఎం గారు, కేబుల్ ఆపరేటర్లకు న్యాయం చేయండి



**చింతకాని, నవభూమి, సెప్టెంబర్ 3:** డిప్యూటీ సీఎం గారు పోల్ చార్జిలను రద్దుచేసి ఆదుకోవాలని కోరుతూ బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావుకు చింతకాని కొనిజర్ల మండలాల కేబుల్ ఆపరేటర్లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేబుల్ ఆపరేటర్ల సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా చింతకాని కొనిజర్ల మండలాల్లో పోల్ చార్జీలను వసూలు చేయడం వలన కేబుల్ నెట్ ఆపరేటర్లు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో అంతంత మాత్రంగా నడిచే కేబుల్ ఆపరేటర్ల నెట్వర్క్ ఆపరేటర్ పై ఆర్థిక భారం అధికమవుతున్నదని దీనికి తోడు పోల్ చార్జీలు చెల్లించడం భారమవుతున్నదని తెలియజేశారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా చింతకాని, కొనిజర్ల మండలాల్లో మాత్రమే పోల్ చార్జీలు వసూలు చేయడంపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లాలని అంబటి వెంకటేశ్వరరావుని కోరారు. ఈ కార్యక్రమంలో కేబుల్ ఆపరేటర్ల సంఘం నాయకులు ఇనుకుళ్ళ అనంతరెడ్డి, దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, కన్నెబోయిన సీతారామయ్య, దమ్మాలపాటి రమేష్, పమ్మి సురేష్, గుర్రం వెంకటేశ్వర్లు, రాందాస్, కృష్ణారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అన్నదానం

**గుండాల సెప్టెంబర్ 3 నవభూమి:** ఘనంగా అన్నదాన కార్యక్రమం రామాలయం వద్ద ప్రతిష్టించిన వరసిద్ధి వినాయకుని మండప వద్ద బుధవారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రామాలయ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమలో తిరుక్కోళ్లూరి వెంకటేశ్వర్లు, కార్యదర్శి యాసారపు సురేష్, కోశాధికారి కోడూరి శ్యామ్, మానాల వెంకటేశ్వర్లు, పిల్లి కృష్ణ, మాచర్ల వంశీ ,చెన్నూరి రాంబాబు, గడ్డం సాయి, బత్తిని సాయన్న, మానాల శ్రావణ్, గౌరిశెట్టి శరత్, శ్రీరంగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# తల్లాడ డిసిసిబి బ్యాంకును సందర్శించిన చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు



**తల్లాడ, నవభూమి, సెప్టెంబర్ 3:** తలలో ఉన్న జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు బుధవారం తల్లాడ బ్యాంక్ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ కవితను పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఖాతాదారుల, రైతులు సమస్యలను పెండింగ్ లేకుండా తక్షణమే పరిష్కరించాలని. సూచించారు ఈ కార్యక్రమంలో తల్లాడ బ్యాంక్ మేనేజర్ కవిత, డిప్యూటీ మేనేజర్ ఉషా, సూపర్వైజర్ ప్రభాకర్, బ్యాంక్ ఎఫ్ ఎల్ సి బాలమురళీమోహన్రావు, డిసిసిబి బ్యాంక్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యూరియా కోసం పడిగాపులు కాస్తున్న రైతాంగం, రైతులకు మద్దతుగా సిపిఎం ధర్నా



**జూలూరుపాడు,సెప్టెంబర్ 03(నవభూమి ప్రతినిధి)** ఏపుగా ఎదుగుతున్న పంటలకు బలాన్నిచెందుకు యూరియా అవసరం.రైతులకు సరిపడినంత గా దొరకక స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యలయం వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు. బుధవారం చాలినంత సరుకు రాలేదని రైతులకు ఒక్కొక్క యూరియా బస్తానే ఇస్తున్నారు. అసహనం వ్యక్తం చేసిన రైతులు కార్యాలయం వద్ద గుమిగూడిన ఆందోళన వ్యక్తం చేస్తున్న సమాచారం తెలుసుకున్న సి పి ఎం పార్టీ మండల నాయకత్వం మెరుపు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాసా నరేష్ మాట్లాడుతూ సహజంగా గత కొంత కాలంగా ఒక్కో రైతుకి రెండు యూరియా బస్తాలు ఇచ్చేవారని అన్నారు. రైతుకి ఒక యూరియా బస్తా మాత్రమే ఇస్తామని చెప్పడం సరియైనది కాదని రైతులకు అవసరమైనటువంటి యూరియాను తక్షణమే అధికారులు అందించాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ నుంచి తప్పించుకునే దానికోసం ప్రత్యామ్నాయంగా లిక్విడ్ యురియా తీసుకొచ్చి రైతుకి యూరియాని దూరం చేయాలనే ఆలోచన చేస్తుందని విమర్శించారు. తక్షణమే రైతులకు అవసరమైనటువంటి యూరియా అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు సిపిఎం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ -నవభూమి:** ఉప్పల్ డివిజన్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పలు గణనాధ మండపాలను సందర్శించి భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గణనాధుని ఆశీస్సులు అందుకొని ప్రజల శ్రేయస్సు కోరుతూ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.

# వినాయకుని సేవలో కాంగ్రెస్ నాయకుడు దొండపాటి







**జూలురుపాడు,సెప్టెంబర్ 03(నవభూమి ప్రతినిధి)** -కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకర్ల గ్రామానికి చెందిన దొండపాటి శ్రీనివాస్ (వాసు) బుధవారం మండల పరిధిలోని ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను దర్శించి పూజా కార్యక్రమాలలో పాల్గొని దేవ దేవుని ఆశీస్సులు పొందారు. దుబ్బతండా,అన్నార్ పాడు గ్రామాలలో పాల్గొన్నారు.మండల కేంద్రంలో న్యూ కాలనీలో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో పాల్గొని అన్నదానం చేశారు. ఆయన చేసిన సహాయ సహకారాలకు కృతజ్ఞతగా యువజన సంఘాలు ఆయనను సన్మానించి అభినందనలు తెలిపారు.కాకర్ల గ్రామంలో లింగపోగు అప్పయ్య అనే వృద్ధుడిని పరామర్శించారు. దొండపాటి యువకులను సామాజిక సేవ, క్రీడా కార్య క్రమాలలో ప్రోత్సహిస్తుంటారు. ఆయన స్ఫూర్తి తో మండల పరిధిలోని అనేక మంది యువకులు దొండపాటి యువ సైన్యం పేరుతో కార్య క్రమాలు నిర్వహిస్తారు. ఆయన రాజధాని నుంచి వస్తే యువ సందడి నెలకొంటుంది.యువకులను సన్మార్గంలో నడిపించడానికి ఇతరులకు రోగులు,వృద్దులకు లో సహాయం చేయటంలో ప్రోత్సహిస్తారు. ఈ కార్య క్రమాలలో ముత్తినేని గోపి,తది తరులు పాల్గొన్నారు.

# సైనిక్ పురిలో హ్యాపీ సిరామిక్స్ ప్రీమియం టైల్స్ షోరూం ప్రారంభం

**ఉప్పల్ -నవభూమి:** సైనిక్ పురిలో ఈశ్వరపురి కాలనీ, హై-టెన్షన్ రోడ్ లో “హ్యాపీ సిరామిక్స్ ప్రీమియం టైల్స్ షోరూం”ను బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూం ప్రోప్రైటర్ ఎన్. రమేష్ యాదవ్ మాట్లాడుతూ ఆధునికరించిన షో రూమ్లో ఏజీయల్ ప్రీమియం టైల్స్, బాత్ రూమ్ గృహపకరణాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా లగ్జరీ, హస్తకళతో కూడిన టైల్స్, గృహపకరణాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నాణ్యత, సౌందర్యం ఆవిష్కరణల కలయికకు ఏజీఎల్ సాక్ష్యంగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏజీయల్ టైల్స్ అసోసియేట్ డైరెక్టర్ షానాక్ పటేల్, ఏజీయల్ టైల్స్ ఏవిపి మిస్టర్ పరేష్ రావాని, ఏజీయల్ టైల్స్ డిజిఎం మిస్టర్జాన్ కె మామెన్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బిఆర్ఎస్ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి, పెద్దాపురం కుమారస్వామి షేక్ అబ్దుల్ రహీం పాల్గొన్నారు